17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 22 నవంబర్ 2024 | పేజీలు 12

# ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వీడాలి..

**- తాళం వేయకుండా ఉన్న 15 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రి లో ద్విచక్ర వాహనాల చోరీ పెద్ద తలనొప్పిగా మారింది. అయితే దీనిపై సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అనంతపురం టు టౌన్ సిఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాళాలు వెయ్యని 15 వాహనాలను వారు స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం విడాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనాల ఆర్ సి లు చూపడంతో వాటిని తిరిగి అప్పగించారు. మరోసారి తాళాలు వేయకుండా పార్కింగ్ చేస్తే స్టేషన్లో ద్విచక్ర వాహనాలను అప్పగిస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ సమస్యల
# పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**- దరఖాస్తు చేసుకున్న రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు, - వైర్లు వేగవంతంగా అందించాలి**

**- జిల్లా కలెక్టర్ 'అనంత మిత్ర ఫోన్ ఇన్' కార్యక్రమానికి విశేష స్పందన**



**అనంతపురం మేజర్ న్యూస్ :** విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు, వైర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ పేర్కొన్నారు. అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ సమస్యల అంశంపై విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న రైతు సోదరులకు ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు త్వరితగతిన అందించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండలం ఉల్లికల్లు ఎస్సీ కాలనీ నుండి వెంకట కృష్ణమూర్తి మాట్లాడుతూ మేము గృహ అవసరాల నిమిత్తం 2016 లో మీటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దీనికి సంబంధించి కరెంటు బిల్లు 22 వేల రూపాయలు వచ్చిందని, ఈ విషయమై విద్యుత్ అధికారులతో మా ఇంటికి ఇంత రాదని తెలియజేయగా, ఎంతో కొంత చెల్లించి ఒక అర్జీని

మిగతా 2లో

## హైకోర్టు బెంచ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు
# మాట నిలుపుకున్నారు..

**- రాయలసీమ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన నాయకుడు చంద్రబాబు**

**- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం**



**అనంతపురం మేజర్ న్యూస్ :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నాయకుడు చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా మంత్రి వర్గంలో దీనిపై తీర్మానం చేయడం, మండలిలో బిల్లు ప్రవేశపెట్టడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కూడా అదేనన్నారు. ఎప్పటి నుంచో మా రాయలసీమ ప్రాంతం దగాకు గురవుతోందని.. ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతూనే ఉందని సునీత అన్నారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు హైకోర్టు బెంచ్ ఏర్పాటు పై స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానులంటూ ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు తప్ప.. చేతల్లో చూపలేదన్నారు. అందుకే న్యాయవాదులతో పాటు రాయలసీమ ప్రజల్లో ఒకింత ఆగ్రహం ఉండేదన్నారు. ఎన్నికల ముందు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీ మేరకు టీడీపీ కూటమి అధికారంలోకి

మిగతా 2లో

## అనంతపురం నగరాభివృద్ధికి
# నిధులివ్వండి..

**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**- మరువవంక, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డు సమస్యలపై విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- అనంతపురం రాజకీయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు నిధులివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే దగ్గుపాటి.. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిశారు. నగరంలోని సమస్యల గురించి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2లో



8లో

## శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు గవర్నర్ రాక

**- జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్**

## అనంత జనన మరణ విభాగంలో పైసలదేపై చేయి..

4లో



## సునిశిత ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో
# ప్రత్యేక నిఘా :ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, గ్యాంబ్లింగ్ వంటివి అరికట్టేందుకు ఇకపై డ్రోన్స్ వినియోగిస్తామన్న జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించుటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్ కెమెరా వినియోగిస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులకు డ్రోన్స్ ను ఎలా ఉపయోగించాలి అన్న వాటిపై నిపుణులు తెలియజేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ డిఎస్పీలు, సిఐ లతో కలిసి డ్రోన్స్ ఎలా ఆపరేటింగ్ చేయాలి అన్న వాటిని నిశిక్షతంగా పరిశీలించారు. జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు,

మిగతా 2లో

## సంస్కృతి కళాశాలపై చర్యలు తీసుకోండి

### జేఎన్టీయూ విసి సుదర్శన్ రావును కోరిన పిఎస్‌యు విద్యార్థి సంఘం



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణం బీడుపల్లి సమీపంలో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర జేఎన్టీయూ విసి సుదర్శన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. గురువారం ఈ సందర్భంగా అనంతపురంలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ సంస్కృతి కళాశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిలువు దోపిడీ చేస్తోందన్నారు. కళాశాలలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ఈ మధ్యకాలంలో కళాశాలలో విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని ప్రేమ సాయి అనే విద్యార్థి మృతి చెందడం పూర్తిగా యాజమాన్యం నిర్లక్ష్యమేనన్నారు. వీటన్నింటిపై విచారణ చేపట్టి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని వినిని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు నాయకులు నాగ సాయి, చిన్ని, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న జరగనున్న ధర్నాకు తరలిరండి - ఏపీ రైతు సంఘం



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం గాంధీ విగ్రహం సమీపమున ఏపీ రైతు సంఘం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ బిల్లు చట్టం రద్దు చేయాలని, రైతులకు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, జిల్లా రైతులకు సరిపడా నికరజలాలు కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్లతో ఈ నెల 26వ తేదీన ధర్నాకు తరలి రావాల్సిందిగా నాయకులు పిలుపునిచ్చారు. జీపుజాత కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు సూరి, ఐఆకెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం నారాయణస్వామి, సిపిఎం యాడికి మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, టౌన్ కార్యదర్శి మాయకుంట్ల మోహన్, సంజీవులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్ : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవమును మండల అభివృద్ధి అధికారి నరసింహామూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం లేపాక్షి బస్టాండ్ నందు మానవహారంగా ఏర్పడి మండల ప్రజలకు మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ దివ్య, ఎం సి ఓ. విజయ్ కుమార్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవా హోమ్‌కు నిత్యవసర సరుకుల అందజేత



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : షిరిడి సాయి సేవా అన్నవితరణ శాఖ వారు ప్రతిరోజు సర్వజన ఆస్పత్రి వద్ద అనేకమంది అన్నార్తులకు ఆకలి బాధల్లో తీరుస్తూ సేవలను అందిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్‌లో వున్న వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి భోజనం సేవలను అందిస్తూ ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్ నకు రూ.14,000 విలువచేసి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈకార్యక్రమంలో షిరిడి సాయి సేవ అన్న వితరణ కార్యక్రమం అనంతపురం శాఖ సభ్యులు చెక్క సుబ్రహ్మణ్యం, సదాశివ గుప్తా,, జగన్నాథ గుప్త, అన్నదాన సేవ నిమిత్తం ఆదరణ సేవా నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ లకు అందజేశారు. ఆదరణ సేవా హోమ్ వారు దాత లకు కృతజ్ఞతలు తెలిపారు..

## విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

ఇవ్వవలసిందిగా అధికారులు తెలిపారని, దీనికి సంబంధించి 1400 రూపాయలు చెల్లించానని, ఈ విషయమై ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఏఈ దగ్గర నుండి రాలేదని తెలియజేశారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ.. ఎలక్ట్రిసిటీ కనెక్షన్ అనేది సంపూర్ణంగా ఇది ఆన్లైన్ కాబట్టి మీటర్ నంబరు తర్వాత ఆ మీటర్ నెంబర్ ఏ డ్యూరియషన్ నుంచి ఏ డ్యూరియషన్ వరకు ఎంత బిల్లులో ఉంటుందని, బిల్లు చెల్లించిన తర్వాత రశీదును బిల్లును భద్రపరుచుకోవాలన్నారు. మీ ఫోన్ నెంబరు, పేరు, సమస్యను నమోదు చేయడం జరిగిందని సంబంధిత ఏఈ వచ్చి సమస్య పరిష్కరించే విధంగా చూస్తారన్నారు. అర్హత కలిగిన ప్రజలందరూ ప్రభుత్వం నుండి వచ్చే 100 యూనిట్ల వరకు రాయితీకి మాత్రమే బిల్లు కట్టనవసరం లేదని, తర్వాత యూనిట్లకు మాత్రమే బిల్లు కట్టాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు.కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామం నుండి గోవిందరెడ్డి మాట్లాడుతూ.. మేము అన్నదమ్ములు నలుగురున్నామని, నా పేరు మీద ప్రత్యేకంగా ఒక ట్రాన్స్ఫార్మర్ కావాలని దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, సర్వే నెంబర్ ను అధికారులు తప్పుగా వేశారని, అందువల్ల ఆలస్యం జరుగుతుందని, దీని కారణంగా దానిమ్మ, అరటి పంటలు నష్టం జరిగే అవకాశం ఉందని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ..మీ ఫోన్ నెంబరు, పేరు, సమస్యను నమోదు చేయడం జరిగిందని, ఈ విషయమై ఇంజనీర్లు మీకు సంప్రదించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనంతపురం నగరం నుండి వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో, గ్రామాలలో వీధి దీపాలను ఆఫ్ చేయకుండా పగటి పూట కూడా వెలుగుతూనే ఉంటాయని తద్వారా కరెంటు వేస్ట్ అవుతుందా అని గతంలో కూడా అధికారులకు తెలియజేశానని, ఎవరు దీనిపై స్పందించడం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ.. ఈ విషయానికి సంబంధించి మున్సిపల్ అధికారులతో, పంచాయతీరాజ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల, ప్రజల నుండి 19 ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని, ఏ రైతు విద్యుత్తు సమస్య వలన పంట నష్టం జరగకుండా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈ భాను ప్రకాష్, జేఈ ముని రాజా, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### హైకోర్టు బెంచ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు

## మాట నిలుపుకున్నారు..

మొదటి పేజీ తరువాయి

రాగానే కసరత్తు మొదలు పెట్టిందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు మొదలు పెట్టాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాసినందుకు సునీత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలోనూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం లాగా మాటలతో మాయ చేయడం మాప్రభుత్వానికి రాదని.. సాధ్యమైనవి మాత్రమే చెబుతారన్నారు. రాయలసీమ ప్రాంతానికి ఇక నుంచి అన్ని మంచి రోజులే ఉంటాయని సునీత అన్నారు.

## అనంతపురం నగరాభివృద్ధికి నిధులివ్వండి..

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా అనంతపురం నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని.. ప్రజలు దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ సాయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నడిమి వంక, మరువ వంక ప్రాంతాల్లో భారీ వర్షాల వచ్చినప్పుడు కాలనీలు నీట మునుగుతున్న పరిస్థితి గురించి వివరించారు. ఆ కాల్వలకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాల్సి ఉందని.. ఇందుకోసం దాదాపు 86కోట్లతో అంచనాలు సిద్ధం చేసినట్టు చెప్పారు. మరోవైపు డంపింగ్ యార్డ్ లో చెత్త ఎక్కువై చుట్టుప్రక్కల కాలనీల ప్రజలు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించేందుకు స్థలం కేటాయించడంతో పాటు నిధులివ్వాలన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. ప్రాధాన్యత వారిగా నిధులు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం రాజకీయాల పై కూడా చంద్రబాబు ఆరా తీశారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఇతర అంశాల గురించి చర్చించినట్లు సమాచారం. అనంతపురం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కచ్చితంగా నిధులు కేటాయిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

### సునిశిత ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో

## ప్రత్యేక నిఘా : ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, కోడి పందాలు, పేకాటలు నిర్వహించేందుకు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, సునిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, మహిళలపై దాడులను నియంత్రించేందుకు, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగించి, నేరాలను కట్టడి చేస్తామన్నారు. త్వరలోనే డ్రమ్స్ ఎలా వినియోగించాలి అన్న వాటిపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, వెంకటేశ్వర్లు శ్రీనివాసులు, ఎఆర్ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్పి సిబి బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐ లు వలి, మహేష్, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటోలను ఏర్పాటు చేస్తుంటారు. కానీ రాష్ట్రంలో ఇకపై సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటం ఉండేలా ఆదేశించారు. అందులో భాగంగా గురువారం గుంతకల్లు పట్టణం తెలుగు యువత అధ్యక్షులు, 26వ ఇంచార్జ్ వాల్మీకి రాము ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మయ్యకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి రమణ, బి నవీన్, సురేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకుంటే మరణమే శరణం

### పారిశుధ్య క్లాప్ ఆటో డ్రైవర్లు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మునిసిపల్ పారిశుధ్య క్లాప్ ఆటో డ్రైవర్లుకు 11 నెలలు జీతాలు ఇవ్వలేదని పారిశుధ్య క్లాప్ ఆటో డ్రైవర్లందరు కలిసి గురువారం అనంతపురంలో మున్సిపల్ ఆర్‌డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు 11 నెలలుగా జీతాలు రావడం లేదని మా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో తలమునకలు అవుతుందని, రెడ్డి ఏజెన్సీ వారిని అడిగితే గుంతకల్లు మునిసిపల్ కమిషనర్‌తో ఇప్పించుకోండి అని ఒక్కరిపై ఒకరు చెప్పుకుంటూ మా జీవితాలతో అడ్డుకుంటున్నారన్నారు. జీతాలు ఇవ్వకుంటే మరణమే శరణం అనే పరిస్థితికి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు రాజేష్, జిల్లా మునిసిపల్ పారిశుధ్య యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు చిరంజీవి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కృషుడు క్లాప్ ఆటో డ్రైవర్లు సాయి, రాజు, వీరేంద్ర మొదలగువారు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో స్థానిక తెదేపా కుటుంబ సభ్యులు ఆదెమ్మ, ప్రకాష్ కుమార్తె మధులత, పూలరంగడు వివాహానికి మాజీ సర్పంచ్, తెదేపా నాయ కులు బోధపాటి గోవిందప్ప పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. గ్రామంలో గురువారం జరిగిన వివాహానికి హాజరైన మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వధూవరుల కుటుంబ సభ్యులకు తన వంతు నగదు బహుమతిగా రూ.5వేలు అందజేశారు. తెదేపా శ్రేణులు, గ్రామస్తులతో కలిసి మాజీ సర్పంచ్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ వార్డు సభ్యులు అంజి, మాజీ ఎంపీటీసీ సెకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సీఐ శివరాముడు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కోడేరు పోలీస్ స్టేషన్ సిఐ శివరాముడు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ వాహనదారులతో మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన రికార్డ్ బుక్కులు తప్పనిసరిగా ఉండాలని ద్విచక్ర వాహనంలో వెళ్తున్న తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ద్విచక్ర వాహనం రికార్డు పక్కాగా ఉండాలని ఆయన వాహనదారులకు సూచించారు. ఆటో వాహనదారులతో మాట్లాడుతూ మినిమం సీట్లు ప్రకారం ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఎక్కువ సీట్లలో ప్రయాణికులను తీసుకువెళ్లా రాదని ఆటో డ్రైవర్లకు సూచించారు. ప్రతి ఒక్క వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం ఆర్సి బుక్కులు కూడా తప్పనిసరిగా వెంట తీసుకోవాలని సిఐ శివరాముడు వాహనదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివరాముడుతో పాటు ఏఎస్ఐ శివ శంకర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్పలలో విషాదం..

### 5 నెలల చిన్నారితోపాటు ఉరి వేసుకొని భార్యా భర్తలు ఆత్మహత్య



**నార్పల(శింగనమల)మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో సంత బజారుకు చెందిన రత్నమయ్య కుమారుడు కృష్ణ కిషోర్ (45) భార్య శిరీష (35) ఐదు నెలల చిన్నారి తో సహా ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు గత ఐదు రోజుల నుండి కృష్ణ కిషోర్, అతని భార్య శిరీష సోమవారం నుండి బయటికే రాలేదని ఇంటి తలుపులు తీయలేదని లోపలి వైపు నుండి గడియ పెట్టుకున్నారని ఇంటి చుట్టు ప్రక్కల వారు అనుమానంతో పక్కనే వున్న మిద్దెపై నుంచి నిచ్చనవేసుకుని గవాచిలో నుండి పరిశీలించారు. తీవ్రమైన దుర్వాసన వస్తుందని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నార్పల ఎస్ఐ సాగర్, ఆర్ఐ జ్యోతి, వీఆర్వో శివరాం పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. తలుపులు బద్దలు కొట్టి చూడగా భార్యాభర్తలిద్దరూ మెడపై ఉరి వేసుకున్నారని, ఉయ్యాలలో చిన్నారి విగత జీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. గూగూడు రోడ్డులో మెడికల్ స్టోర్ నిర్వహించే కృష్ణ కిషోర్ గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యేవాడని అప్పుల భారం అధికమైందని ఆత్మహత్యకు అదే కారణమై ఉండవచ్చునని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆత్మహత్య చేసుకుని నాలుగైదు రోజులు కావడంతో శరీరాలు కుళ్లిపోయే దశకు చేరుకుని దుర్వాసన వస్తున్నాయి. దీంతో ఒక్కసారిగా సంత బజారు మొత్తం, చిన్నారి మృతదేహాన్ని కిందికి తీసుకొని రావడంతో అభంశుభం తెలియని చిన్నారి మృత దేహం చూసి పలువురు స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. సంఘటన ప్రదేశాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య పరిశీలిం చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ తెలియజేశారు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు దరఖాస్తు చేసుకోండి

### - వ్యవసాయ అధికారి

**యాడికి, మేజర్ న్యూస్ :** తుఫానులు, కరువు, ఆకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం వర్తింపు మండల వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలకు సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించనున్నట్లు వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులు, రైతులందరూ ఈ బీమా పథకానికి అర్హులని ఆయన తెలిపారు. ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా కంపెనీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నేరుగా చెల్లిస్తాయని ఆయన అన్నారు. ఎకరానికి వేరుశనగ పంటకు రూ.480లు, జొన్న పంటకు రూ.315లు, మొక్కజొన్న పంటకు రూ.525లు, పప్పు శనగ పంటకు రూ.450లు ప్రీమియం చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట ఋణం తీసుకున్న రైతులు, ఎంపిక చేసిన పంటలకు పంట ఋణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు సిబ్బంది ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారన్నారు. బీమా మంజూరైన అనంతరం సంబంధిత బ్యాంకు రుణ ఖాతాకు పరిహారం చెల్లించబడుతుందన్నారు. పంట ఋణం తీసుకోని రైతులు, సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) లో సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్, సహకార సంఘం బ్యాంకులు, పోస్ట్ ఆఫీసుల ద్వారా రైతుల ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన ధ్రువ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి, ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొందవచ్చని పేర్కొన్నారు. బీమా పరిహారం లెక్కించి, దిగుబడి పంటల విషయము, పంటకోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి, వాస్తవ దిగుబడి తగ్గినపుడు సంబంధిత బీమా యూనిట్ కు నష్ట శాతం వర్తింపచేయబడుతుందన్నారు. పంటల భీమాకు ప్రీమియం చెల్లించడానికి చివరి తేది డిసెంబర్ 15వ తేదీ అని ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్త రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు






**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో కనకదాసు జయంతివేడుకలు గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్లో నూతనంగా ఏర్పాటుచేసిన కనకదాసు విగ్రహం వద్ద ఉదయం కోలాహలంగా ప్రారంభమైన కనకదాసు జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుందుర్పి మండల కురుబసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మండల వ్యాప్తంగా అనేక మంది కురుబ సంఘం నాయకులు, వందలాది మంది కురుబలు తరలి వచ్చి జయంతోత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ ఈవోలను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా నుంచి వ్యవసాయ శాఖలో ఓడి బేసిస్ మీద చిత్తూరు ,తిరుపతి జిల్లాలకు వెళ్లి కొంతకాలము విధులు నిర్వహించి, వివిధ కారణాలవల్ల విధులకు హాజరు కాలేక పోయిన ఎంపీఈవోస్ (మల్టీపర్పస్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్) మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ వి సుబ్బారావు కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 206 మంది ఎంపీఈవోల ను ఓడి బేసిస్ మీద చిత్తూరు, తిరుపతి జిల్లాలకు కేటాయించడం జరిగింది. అందులో ప్రస్తుతం 103 మంది ఎంపీఈవోలు మాత్రమే చిత్తూరు, తిరుపతి జిల్లాలలో పని చేస్తున్నారు. మిగిలిన ఎంపీఈఓలు , ఆరోగ్య సమస్యల వల్ల చిత్తూరు, తిరుపతి జిల్లాలలో విధులు నిర్వహించలేక విధులకు గైరహాజరయ్యారు. వారి కుటుంబాల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు,మహిళలు ప్రసూతి సెలవుల తరువాత మాకు కేటాయించిన విధులు నిర్వహించడము కోసము చిత్తూరు, తిరుపతి జిల్లాలకు మెల్లగా, అక్కడి అధికారులు మిమ్మల్ని విధులకు హాజరు కాలేదని ఉన్నతాధికారులకు నివేధికలు సమర్పించినారని తెలియజేసినారని,ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాలకు కేటాయించిన ఎంపీఈఓలలో విధులు నిర్వహించని ఎంపీఈఓ లను మళ్ళీ సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానాలలో మాకు విధులు కేటాయించి, మమ్మలను ఆర్థికముగా ఆదుకోవాలని పిడిని కోరారు.

## చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాణి నగర్ లో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు వైద్య పరీక్షలను రాష్ట్రీయ బాలల సురక్ష కేంద్ర నేపథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం ఆశా వర్కర్ల నేతృత్వంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్లను, చాప్ కట్టర్ మిషన్లను పరిశీలించిన
# పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని వుదిరిపికొండ తండాలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ స్వామి గురువారం పర్యటించి మినీ గోకులాల షెడ్లను గడ్డి చాప్ కట్టర్ల గడ్డి కోత మిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసినటువంటి ఉపాధి హామీ పథకము కింద గోకులాలు నిర్మించడానికి ప్రభుత్వం రూ.2,30,000లు అందిస్తుంది అని, 30 రోజుల్లో నిర్మించుకోవాలని ఉదిరిపుకొండ రైతు సుగుణమ్మకు తెలియజేశారు. పశువులకు గడ్డి విత్తనాలు కూడా అందిస్తాము వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, విఎల్ఓ రంగారెడ్డి, ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీఓ తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, రవి, పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, చోళ సముద్రం పశు వైద్య అధికారి శ్వేత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని కొండకమర్ల లో నూతన గృహప్రవేశం లో భాగంగా వైసీపీ నాయకుడు ఎద్దుల సతీష్ రెడ్డి ఇంటిని సందర్శించారు. అదే విధంగా గొల్లపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు వెంకట్ రెడ్డి నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పలకరించారు. అనంతరం ఇనగలూరు లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన లక్ష్మీనారాయణ విమర్శించారు. తదనంతరం ఇటీవల నూతనంగా జరిగిన వివాహ దంపతులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులను పలకరించారు. ఈయన వెంట నాయకులు, ఎద్దుల రామసుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ చౌదరి, లక్ష్మి రెడ్డి, కోళ్ల కృష్ణారెడ్డి, బోరు హనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిషార్, మాజీ డీలర్ రంగా రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజల పక్షాన బలంగా పోరాడుదాం
### - అక్రమ కేసులకు భయపడొద్దు
### - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం... ఇచ్చిన హామీలను అమలు చేయాలని.... ప్రజల పక్షాన బలంగా పోరాడుదామని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాయలంలో ఆయన పార్టీ లీగల్ సెల్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సోషల్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంత వెంకటరామిరెడ్డి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతుంటే ఓర్వలేక అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా యాక్టివిస్టులు అధైర్యపడొద్దని సూచించారు. మీకు, మీ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా జిల్లా అధ్యక్షుడిగా తాను తోడుగా ఉంటానని తెలిపారు. త్వరలోనే జిల్లా స్థాయిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా లీగల్ సెల్ ప్రతినిధులు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తారని చెప్పారు. వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టులకు ఎవరికి ఏ సమయంలో అవసరం వచ్చినా లీగల్ టీంలను సంప్రదించాలని సూచించారు. అంతకుముందు వైసీపీ టాస్క్‌ఫోర్స్ జిల్లా ప్రతినిధి రమేష్ గౌడ్, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై నమోదు చేస్తున్న అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో వైసీపీ లీగల్ సెల్ ప్రతినిధులు రాజశేఖర్ యాదవ్, వెంకటరాముడు, శ్రీనివాసరెడ్డి, గోపాల్ కృష్ణ, తిమ్మారెడ్డి, ప్రభుకుమార్, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాగన్న, అన్ని నియోజకవర్గాల వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనంత జనన మరణ విభాగంలో
# పైసలదేపై చేయి..



కూటమి ప్రభుత్వంలోనూ వైసీపీ దే హవా.. ఏళ్ల తరబడి పాతుకుపోయిన ఆ స్టాటిటిక్స్ అధికారికి బదిలీ ఉండదా..?



దగ్గరుండి పనులు చేయించుకుంటున్న వైసిపి కార్పొరేటర్, జనన మరణ విభాగం తలుపులు మూసివేయడంతో కార్యాలయం బయటే పడిగాపులు కాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అపార్ నమోదు కొందరికి కాసుల వర్షం కురిపిస్తోంది. అపార్ నమోదు చేయాలంటే ఆధార్ లో ఉన్న తప్పిదాలను సరి చేయాలి. అందుకు బర్త్ సర్టిఫికెట్ ప్రామాణికం కావడంతో అనంతపురం నగర పాలక సంస్థ జనన మరణ విభాగం అధికార సిబ్బందికి కాసుల పంట పండుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఏ పని జరగాలన్న పైసలదే పై చేయి. మరి ముఖ్యంగా వైసిపి నేతలు, కార్పొరేటర్లు చెప్పిన వారికే తొలి ప్రాధాన్యత ఇస్తుండడం గమనార్హం. ఇదేమిటిది రోజుల తరబడి మేము తిరుగుతున్నా.. ఇప్పటికిప్పుడు వచ్చిన వారి పనులు చేస్తున్నారని ఆ కార్యాలయ సిబ్బందిని అడిగే ప్రయత్నం చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులను కసురుకుంటున్న సన్నివేశాలు కోకోలలు.

**ఆ మీసేవ కేంద్రంలోనే లోపాయికారి ఒప్పందం..**

జనన మరణ ధ్రువీకరణ విభాగంలోని ఆ అధికారికి మిత్రుడైన ఓ మీసేవ కేంద్రం యజమానితో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అక్కడే మీ సేవ కేంద్రంలోనే.. మీకు బర్త్ సర్టిఫికెట్ లో సవరణలు త్వరగా పూర్తి కావాలంటే మేము చెప్పిన మొత్తం ఇస్తే క్షణాలలో మీ పని పూర్తి అవుతుందని మీసేవ కేంద్రానికి ఆ అధికారి పంపించిన వారిని మోటివేట్ చేస్తున్నట్లు తెలిసింది. రూ. రెండువేల నుంచి భేరసారాలు మొదలుపెట్టి ఆయన కాటికి మీసేవ కేంద్రంలోని సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు బహటంగానే అంటున్నారు.

**పైకం ఇవ్వని వారి పని.. ఆ అధికారి చేయడుగాక చేయడు..**

ఇక డబ్బులు ఇవ్వని వారి పరిస్థితి గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. జనన మరణ విభాగం ఆవరణలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉన్న వారి పని జరగదు. తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు తదితర సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారు బర్త్ సర్టిఫికెట్ లో సవరణలు చేయించుకునేందుకు రోజుల తరబడి తిరుగుతున్న వారి పనులు కావడం లేదు. వివిధ కొర్రీలతో ఇప్పటికే 15 రోజులు పైబడి ఈ విభాగం చుట్టూ తిరుగుతున్న వారూ లేకపోలేదు. ఈ విధంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న సదరు జనన మరణ విభాగ అధికార సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

# ఆసియన్ మేయర్స్ ఫోరం సదస్సులో అనంత మేయర్ వసీం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇరాన్ లోని ఖోర్రామాబాద్ లో పదవ జనరల్ ఇంటర్నేషనల్ పట్టణ ఆరోగ్యము, ఎన్విరాన్మెంట్ సదస్సు గురువారం ప్రారంభం అయింది. ఈ సదస్సులో మలేషియా, శ్రీలంక, టర్కీ, రష్యా, ఫిలిప్పీన్స్ తదితర దేశాలకు సంబంధించిన కొందరు మేయర్లు, ప్రతినిధులు,రాయబారులు, హై కమిషనర్లు, అంబాసిడర్లు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న అనంతపురం మేయర్ కు మాట్లాడే అవకాశం దక్కింది. అంతర్జాతీయ సదస్సులో మేయర్ వసీం మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు చేపట్టినటువంటి కార్యక్రమాలను అంతర్జాతీయ సదస్సులో వివరించారు. ఆరోగ్యశ్రీ కింద 3257 ప్రొసీజర్స్ తీసుకొని వచ్చారన్నారు. బాధితులు రికవరీ అయ్యేంతవరకు ఆసరా భరోసా కల్పించారన్నారు. ఇంటి వద్దకే వెళ్లి ఫ్యామిలీ డాక్టరు చికిత్స అందించే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు కొత్తవి నిర్మాణం చేపట్టి అక్కడ కూడా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు వైద్యులను నియమించాలని గుర్తు చేశారు. పేదలందరికీ మంచి ఆరోగ్యం అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దారన్నారు. 104, 108 సేవల ద్వారా బాధితుల చెంతకే ఆరోగ్యం అందించే అవకాశం లభించింది. కరోనా సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. 17మెడికల్ కాలేజ్ లు మంజూరు చేయడంతో పాటు భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత ప్రభుత్వం కూడా వైద్యం కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరుకుంటున్నానని సదస్సులో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో వైద్యం కోసం గత ప్రభుత్వం చేపట్టినటువంటి చర్యలను పిపిటి ద్వారా మేయర్ కు వివరించే అవకాశం లభించింది.

## మత్తుపద్దారాలకు బానిసైతే జీవితం అంధకారం



అనంతపురము రూరల్ మేజర్ న్యూష్ : నగరంలోని మూడవరోడ్డులో ఉన్న బీసీ బాలురర ప్రీమెట్రిక్ హాస్టల్లో మత్తుపదార్థాలపై విద్యార్థులకు త్రీటౌన్ సీఐ శాంతిలాల్, ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ వయస్సులో బాలురు మంచి అలవాట్లు, చదువు, కెరిర్‌పైనే దృష్టి పెట్టాలన్నారు. ఈ వయస్సులో చెడు అలవాట్లు ముఖ్యంగా మత్తుపద్దారాలకు దూరంగా ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. అందరు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులేనని, తమ తల్లితండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి.... హాస్టల్లో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఫి, బీసీ హాస్టల్ ఇన్‌చార్జ్ వార్డెన్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

# పోస్టల్ ద్వారా ప్రభుత్వ పథకాలు అందే అవకాశం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పోస్ట్ ఆఫీసుల ద్వారా కూడా ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని పెనుగొండ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ విమల్ కుమార్ తెలిపారు. గురువారం పుట్టపర్తి లోని తపాలా శాఖ కార్యాలయంలో ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలు బ్యాంకులలో మాదిరి 200 రూపాయలకు ఖాతా ప్రారంభించాలన్నారు. దీంతో ఖాతాదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్ పీ సి ఐ (నేషనల్ ఫెయియింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఖాతాదారులకు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకులో అయితే కనీసం 500 రూపాయలు నుండి 1000 రూపాయలు డిపాజిట్ చేయాలని. పోస్టల్ శాఖలో అయితే 200 రూపాయలు మాత్రమేనన్నారు. అలాగే ఎక్కడ తిరగాల్సిన పని లేకుండా ఖాతాదారులకు, లబ్ధిదారులకు పథకాలు అందుతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు పుట్టు స్వామి, అల్లా బకాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం దక్కించుకున్న బుక్కపట్నం బాలికల పాఠశాల క్రీడాకారిణి హైందవి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఇటీవల ఈ నెల 16, 17, 18 వ తేదీలలో గుడివాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఎస్ జి ఎఫ్ అండర్ -19 విభాగంలో 82 - 86 కేజి లో కేటగిరిలో ఉమ్మడి అనంతపురం జిల్లా తరుపున శ్రీ సత్యసాయి బాలికల ఉన్నత పాఠశాల క్రీడాకారిణి.ఏ హైందవి పదవ తరగతి, రాష్ట్ర స్థాయి లో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి లో రెండవ స్థానం సాధించిన బాలికకు పాఠశాల ఉపాధ్యాయునిలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం వనజాక్షి , పిడి కె ఉషారాణి పాఠశాల బృందం అభినందించారు.

## బాల్ బాడ్మింటన్ పోటీలలో ఎనుములపల్లి విద్యార్థుల ప్రతిభ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అండర్ 19 స్కూల్ గేమ్స్ బాల్ బాడ్మింటన్ పోటీలలో పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 9, 10 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో నిర్వహించిన అండర్ 19 బాలికల విభాగంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో అనంత జిల్లా జట్టును నాలుగో స్థానంలో నిలిపారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ ,నాలుగవ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ పిడి రమేష్ బాబు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## పేదలపై కనికరం చూపండి

### రెవిన్యూ సదస్సులో సిపిఐ నాయకుల ఆగ్రహం

లేపాక్షి, మేజర్ న్యూస్ : నిరంతరం ఏదో ఒక చోటుకు వెళ్లే కూలి నాలి బతుకులతో జీవనం సాగిస్తున్న పేదలపై కనీసం కనికరం చూపండి అని రెవెన్యూ అధికారుల తీరుపై సిపిఐ మండల కార్యదర్శి శివప్ప వ్యక్తం చేశారు. గురువారం ఉదయం లేపాక్షి సచివాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇంటి పట్టాల మంజూరుకు వినతిని అందజేశారు. అనంతరం కాలనీవాసులు కూడా విడివిడిగా అర్జీలను అందజేశారు. అనంతరం శివప్ప అధికారులతో మాట్లాడుతూ లేపాక్షి పొలం సర్వే నంబర్ 455-2 లో 1.15 విస్తీర్ణంలో ఇల్లు లేని నిరుపేదలు తో 2013లో గుడిసెలు వేసుకొని జీవనం సాగించిన కాలనీ ఈ రోజున అందరూ పక్కా ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు అన్నారు. ఈ భూమి గతంలో అన్యాయకాంతమై ప్రభుత్వ భూమిగా ఉన్నప్పుడు కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బలోపేతమైన ఉద్యమాల ద్వారానైనా పేదలకు మేమే న్యాయం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతం కుమార్, బాలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి, ఎర్రగుంటపల్లి, పెద్ద పొడమల, తాడిపత్రి గ్రామాల వద్ద, పుట్లూరు మండలం కొండాపురం వద్ద, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద,శింగనమల మండలం చక్రాయపేట, పెరవలి గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో కొర్రపాడు, బొడిగానిదొడ్డి రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్.హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్.హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పో తున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్‌లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆర్డీఓ కేశవ నాయుడు, ఆయా మండలాల తహసిల్దార్ లు పుణ్యవతి, పాల్గొన్నారు.

# సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లపై పని ఒత్తిడి తగ్గించాలి

### - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్‌కు విజ్ఞప్తి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారులు చేయాల్సిన ఆన్‌లైన్ పనులను కూడా తమతోనే చేయిస్తుండటంతో మా పనిభారం, ఒత్తిడి గురౌతున్నామని, సమస్యను పరిష్కరించాలని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లు జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్‌లు మాట్లాడుతూ నిత్యం సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన తమను ఫిల్డ్ వర్క్‌లు, బిఎవ్వో విధులకు వేస్తున్నారని, గతంలో ఈ విధులను అప్పగించకూడదని రాష్ట్ర అధికారులను కూడా మండల స్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్‌కు వివరించారు. రోజు రోజుకు పని భారం పెరగడం వల్ల ఒక ఉద్యోగి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు పొందవలసిన లీవులు సైతం పొందలేని పరిస్థితుల్లో ఉన్నామని కలెక్టర్ వివరించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ వారు చేయవలసిన ప్రతి ఆన్లైన్ వర్క్ కూడా కేవలం డిజిటల్ అసిస్టెంట్ చేయాలంటూ మండల అధికారులు సచివాలయం డి.డి.వో లు వ్యవహరిస్తున్న తీరును కలెక్టర్‌కు తెలియజేశారు. కలెక్టర్ స్పందింస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సమావేశంలో డిజిటల్ అసిస్టెంట్ల సమస్యలపై సూచనలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిసెంట్ల అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు ఉమేష్ ,ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి సాగర్ కుమార్, ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ అమృత, కార్య నిర్వాహక సభ్యుడు హనుమేష్, దివ్య, అహమ్మద్, నాగరాజు, చరణ్, విష్ణుప్రకాష్, వెంకటరమణ, మల్లికార్జున, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిప్పు సుల్తాన్ జయంత్యోత్సవాలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లోని త్యాగరాజనగర్ గుడ్డం ఆటో స్టాండ్ లో టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలు గుడ్డం గాజీ బ్రదర్స్ ఆధ్వర్యంలో మొహమ్మద్ షరీఫ్ ఆధ్వక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొని భారత మాతృభూమి కోసం అసువులు బాసిన షహీద్ టిప్పు సుల్తాన్ అమర్ హై జోహార్ టిప్పు సుల్తాన్ అంటూ జయంతి సందర్భంగా పూల వర్షం కురిపిస్తూ బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ప్రసంగిస్తూ హిందూ ముస్లింలు ఈ దేశానికి రెండు కళ్ళని దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన షహీద్ టిప్పు సుల్తాన్ లాంటి అమర వీరులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి జాతీయ సమైక్యత దేశ సుస్థిరత కోసం పాటు పడాలని, ఒకే తల్లి పిల్లల్లా బ్రతుకీడ్చాలని మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుదైక కుటుంబ నిర్మాణం కోసం సామాజిక సేవలను చేస్తూ ప్రజలకు అందుబాటులో సేవలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల సంఘం నాయకులు వెంకటరమణ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మూర్తి, శ్రీధర్ మరియు బద్రి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మౌలానా ఫయాజ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముతవల్లీ అన్సార్ మతవల్లీరఫీక్ మరియు డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, ఎండి ఇస్మాయిల్, అల్లా బకాష్ కలీం ఉమర్ ఇమ్రాన్ బేగ్ పాల్గొన్నారు.



## భూములను పరిశీలించిన ఆర్డిఓ కేశవనాయుడు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఏపీఐఐసి భూములను ఆర్డిఓ కేశవ నాయుడు గురువారం పరిశీలించారు. ప్రభుత్వం కూడేరు పొలంలోని 535 సర్వే నంబర్లో ఏపీఐఐసీ కి భూములను కేటాయించింది. ఇటీవల అనంతపురం బళ్లారి ప్రధాన రహదారి నుండి ఏపీఐఐసి సంస్థకు చెందిన భూముల్లోకి రహదారి అవసరం కావడంతో సంబంధిత రైతులతో అధికారులు సమావేశమై చర్చించారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇస్తుందని ఏపీఐఐసి అధికారులు రైతులకు హామీ ఇవ్వడంతో అందుకు ఒప్పుకున్నారు. త్వరలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ప్రధాన రహదారి నుండి ఏపీఐఐసి భూముల్లోకి రహదారి అవసరం కావడంతో భూములు కోల్పోయిన రైతులు పరిహారంతో పాటు ఉద్యోగాలు కూడా కేటాయించాలని అధికారులకు తెలియజేశారు. ఆర్డిఓ కేశవ నాయుడుతో పాటు తహసిల్దార్ మహబూబ్బాషా, డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్, తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.



### రాప్తాడు, ధర్మవరం

# నియోజకవర్గాల్లో సమస్యలు పరిష్కరించండి

**-ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**
**-సానుకూలంగా స్పందించిన మంత్రులు, పలు విజ్ఞప్తులపై హామీలు**





**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారితో పాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ మరియు అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు జలవనరులు, దేవాదాయ, విద్యుత్, పర్యాటక, గనుల శాఖల మంత్రులను కలిశారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి జాకీ పరిశ్రమ ఏర్పాటు, నడిమివంక రక్షణ గోడనిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రహదారుల నిర్మాణంపై విజ్ఞప్తి చేసిన అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని కలిసి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని నడిమివంక రక్షణ గోడ నిర్మాణానికి, నియోజకవర్గంలో ప్రాజెక్ట్ ల పనుల గురించి వివరించారు. పేరూరు ప్రాజెక్టు కు నీరందించే పనులు అలాగే గేట్ల మరమ్మతులు వంటి వాటిపై విజ్ఞప్తి చేశారు. పీఏబిఆర్ కుడి కాలువ ద్వారా 53 చెరువులకు నీరందించాలన్నారు. అలాగే హెచ్చెల్సీ ద్వారా పులివెందుల బ్రాంచి కెనాల్ కు నీరు విడుదల చేయాలని... ఈ కాల్వ నుంచి తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు నీరు అందేలా చూడాలన్నారు. ముదిగుబ్బ మండలంలో జిల్లేడుబండ ప్రాజెక్టు పనులు నిలిపివేశారని శ్రీరామ్ అన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం ఇచ్చి.. రైతులకు ఉపయోగకరంగా ప్రాజెక్టును నిర్మించాలన్నారు. మరోవైపు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారిని కలసి ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్స్, ట్రాన్స్ఫార్మర్లు , పరికరాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా.. ఆయన వెంటనే సీఎండీకి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని కలసి పలు గ్రామాలు మరియు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో దేవాలయాలు నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తిరుమల దేవర స్వామి ఆలయంలో దుర్గాదేవి ఆలయానికి మెట్ల ఏర్పాటు, రూ.50 లక్షలతో స్నాక్ బార్ మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. మరోవైపు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి రాప్తాడు ధర్మవరం నియోజవర్గాల్లో పర్యాటక రంగ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి ఆలయంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధి, ఎన్ హెచ్ 44 అనంతపురం సమీపంలోని మారూరు టోల్ గేట్ వద్ద రూ.25 లక్షలతో స్నాక్ బార్ నిర్మాణం, ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలో టూరిజం వే సైడ్ సౌకర్యాలు, నసనకోట ముత్యాలమ్మ గుడి దగ్గర పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం కోన శివాలయం వద్ద పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేయాలన్నారు. పేరూరు డ్యామ్ వద్ద బోటింగ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేయగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. మరోవైపు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని కలిసి రామగిరి బంగారు గనులను మళ్లీ తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీని వలన ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు సమస్యలన్నింటిపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని పనులు చేపడుతామని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కు హామీ ఇచ్చారు.

# అపార్‌ను త్వరగా పూర్తి చేయండి

**-జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప**

**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల అపార్‌ను ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప సూచించారు. మండలంలోని నసనకోట, కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విద్యార్థుల అపార్ స్టేటస్ ను మండల విద్యాశాఖ అధికారి2 శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్ ను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన సెల్ఫ్ అసెస్మెంట్ 2 మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన సూచించారు. అలాగే నసనకోట ఉన్నత పాఠశాలలో ఇటీవల జాతీయ



స్థాయిలో రాణించిన విద్యార్థినిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఐ చేతులమీదుగా అయ్యప్పస్వామి అన్నదానం ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాలధారణ అయ్యప్ప స్వాములకు ప్రతి ఏటా ఆలయం అన్నదా ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే గోరంట్ల పట్టణం దామర ఒడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. మాల ధరించిన అయ్యప్ప స్వాములకు 40రోజులపాటు అన్నదానం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోరంట్ల పోలీస్ స్టేషన్ సిఐ బోయ శేఖర్ హాజరై అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామర ఒడ్డు అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ కమిటీ సభ్యులు గురు స్వాములు నరసింహులు, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నసనకోట ముత్యాలమ్మ హుండీ లెక్కింపు

**- హుండీ ఆదాయం 13 లక్షల 15 వేల 634 రూపాయలు... ఆలయ ఈవో వెంకటేష్**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ దేవాలయం హుండీని గురువారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, పోలీసు వారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగిందని ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. ఆలయ ఈవో వెంకటేష్ మాట్లాడుతూ నసనకోట ముత్యాలమ్మ దేవస్థానం హుండీలు కౌంటింగ్ చేయగా నాలుగు నెలల 17 రోజులకు గాను అక్షరాల 13 లక్షల 15 వేల 634 రూపాయలు వచ్చినట్టు ఆయన తెలిపారు.

## మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో రామకుమార్, ఈవోపీఆర్డి గోవిందప్ప, ఆధ్వర్యంలో మరుగు దొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. సామాజిక మరుగుదొడ్లు వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలో గోరంట్ల బాలుడు ఎంపిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి రేజ్లింగ్ కుస్తీ పోటీకి గోరంట్ల మండలానికి చెందిన బాలుడు ఎంపిక కావడం జరిగింది. చింతమానుపల్లికి చెందిన వి ప్రకాశ్, అరుణ దంపతుల కుమారుడు వి రోహిత్ కుమార్ యంజేపి పాఠశాల పెన్నహొబిలంలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగిన కుస్తీ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపిక అవడం జరిగింది. డిసెంబర్ మొదటి వారంలో జరిగే న్యూఢిల్లీ ఇంటర్నేషనల్ స్టేడియం క్షేత్ర శాలిలో జాతీయస్థాయి రెజ్లింగ్ కుస్తీ పోటీల్లో వి రోహిత్ కుమార్ పాల్గొనబోతున్నాడు. ఈ స్థాయికి రావడానికి కారణం అయిన మా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె జోనాథన్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు డి నరసింహులు శర్మ వలి అని వారికి రోహిత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## సత్యనారాయణ పూజకు హాజరైన ప్రజాప్రతినిధులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం సీనియర్ పాత్రికేయుడు జగదిష్ స్వగృహంలో సత్యనారాయణ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన స్వగృహానికి వెళ్ళి స్వామి వారి దర్శణం చేసుకుని జగదిష్, లక్ష్మీదేవి దంపతులకు అభినందలు తెలిపిన మండల వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, పట్టణ అద్యక్షుడు గోవీందమ్మగారి శీనా, తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరిదాస్, హిందుపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, రంగన గోపాల్, సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి తీర్థప్రసాదాలు తో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బాబాఫక్రొద్దిన్, మనోహర్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి సి డబ్ల్యు ఓ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**-ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు రావులచెరువు సురేష్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఏ బి సి డబ్ల్యూ ఓ వెంకటేష్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ కి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ ఫిర్యాదు చేశారు. ఏ బి సి డబ్ల్యూ ఓ గా వచ్చి 4 నెలలు అవుతున్న ఒక్క హాస్టల్ కూడా పర్యవేక్షణ చేయలేదు. అదేవిధంగా కేవలం సమావేశాలకు ఆయన పరిమితియ్యరు. నెలకు ఒక్కసారి నిర్వహించే సమావేశంలో నే ఫైల్స్ పై సంతకాలు పెడుతూ ముడుపులు తీసుకొని అధికార హోవ జరుగుతుంది. ప్రధానంగా అయన పరిధిలో ఉన్నా హాస్టల్ వార్డెన్లు స్థానికంగా నివాసం లేకున్నా అదేవిధంగా విద్యార్థులకు అందించాల్సిన భోజనం మెనూ పాటించకుండా నాణ్యతలేని భోజనాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా కింద స్థాయి వర్కర్లు పెత్తనం చూపుతూ విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఒక్కో హాస్టల్ వార్డెన్ కు మరొక హాస్టల్ బాధ్యతలు ఇవ్వడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాలు ఏ బి సి డబ్ల్యూ ఓ లకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తు ప్రతి హాస్టల్ వార్డెన్ ల తో కమిషన్ లతో వ్యవహారిస్తూన్నారు.కావున ఇలాంటి అవినీతికి పాల్పడే ఏ బి సి డబ్ల్యు ఓ పై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. లేని పక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు



పరిగి మేజర్ న్యూస్ :అధికారులు అసలు ప్రోటోకాల్ పాటించడం లేదని సాధారణ సర్వసభ సమావేశనికి ప్రభుత్వ కార్యక్రమాలకు అసలు ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదని సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి విమర్శించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిగి మండల ఎంపీడీఓ శ్రీధర్ అధ్యక్షతన గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు అభివృద్ధిపై సర్పంచులు ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ..



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. గ్రామ ప్రజలకు మరుగుదొడ్ల వాడకం , పారిశుధ్యం, బహిరంగ మల విసర్జన ద్వారా నష్టాలు వివరించారు. ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని ఎంపిడిఓ అంజినప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవరెడ్డి, ఏ ఈ హిమబిందు, హెచ్ఎం శిరీష, సోషల్ ఉపాధ్యాయుడు రామాంజులు యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ పంచాయతీ కొండ్రవారిపల్లి గ్రామానికి చెందిన మద్ది రెడ్డి సుధాకర్ రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గురువారం ఆ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భం గానే సుధాకర్ రెడ్డి తండ్రి పెద్ద గంగిరెడ్డి కి ధైర్యం చెప్పి పార్టీ అండగా భరోసా కల్పించారు. ఓ మంచి నాయకుని వైఎస్సార్సీపీ పార్టీ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, డివి రాజు, చంద్రహాస్ రెడ్డి, షంషీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విదేశీ భక్తులు ఆధ్వర్యంలో అయ్యప్పలకు అన్నదానం



నల్లమాడ, మేజర్ న్యూస్ : కార్తీక మాసంలో దీక్షాపరులు అయ్యప్ప స్వాముల కు నల్లమాడలోని దేవాలయంలో విదేశీ భక్తులు ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సుమారు 300 మందికి మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా అన్నదాన కార్యక్రమం షిరిడి సాయిబాబా ట్రస్ట్ సభ్యుల సహాయ సహకారాల సూచనలతో అయ్యప్ప మాల దీక్షాపరులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే చిన్న పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. దీంతో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించిన విదేశీ భక్తులకు అయ్యప్ప మాలదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత... నూతన ఎస్సై




ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి అధిక ప్రాధాన్యత ఇస్తామ ని గురువారం నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇషాక్ భాషా తెలిపారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించడానికి సిబ్బందికి తగు సూచనలు ఇస్తామని, ఫిర్యాదుల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# మరుగు దొడ్లపై అవగాహన ర్యాలీ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా ఆదేశాలు మేరకు స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ విశ్వేశ్వర నేతృత్వంలో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, ఆపై మానవహారం గా ఏర్పడ్డారు. ఈవోఆర్డీ శకుంతల పాల్గొన్నారు. సందర్భంగా స్వచ భారత్ మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ విశ్వేశ్వర మాట్లాడుతూ మన మరుగు దొడ్లు - మన గౌరవం" అనే నినాదంతో గ్రామాల్లో మరుగుదొడ్లు వాడకంపై అవగాహన కలిగించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నవంబర్ 14 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు జరుగుతుందని ఈ పక్షం రోజులు వ్యక్తిగత మరుగుదొడ్లు కమ్యూనిటీ మరుగుదొడ్ల వాడకంపై ప్రజల్లో అవగాహన కలిగించడం, వ్యక్తిగత, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు రెండు మరుగుదొడ్లను రంగులతో సుందరీక రించడంలో గ్రామ సంఘాలను ప్రోత్సహించడం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు మరమ్మత్తులు నిర్వహించడం, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం , బహిరంగ మల విసర్జన పై ప్రజల్లో



పూర్తిస్థాయిలో అవగాహన, స్పెషల్ డ్రైవ్‌లో లబ్ధిదారుల ను మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కలిగించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, పారిశుద్య కార్మికులు అంజి, మంజుల, రాణి , విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని మోడ్రన్ కాలనీ లో తెలుగుదేశం కార్యకర్తలు ఇటీవల అనారోగ్యంతో పర్వీనా(50) మృతి చెందడంతో వారి భర్త షేక్ రియాజ్ చేతికి పదివేల రూపాయల తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యదర్శి బాలాజీ అందించారు. అదేవిధంగా జుబేర్ (22) మరణించడంతో వారి తల్లి జబీనా చేతికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.రమేష్ ,అమర్, ప్రస్ వెంకటేష్, మురళి స్వామి, ఎన్వి రామాంజనేయులు ,దస్తగిరి మహాభాష, ఆయుబ్, గంగాధర్, సరస్వతి, గంగ రత్నమ్మ, చలప్ప, నారాయణస్వామి, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మందుల కొరత ఎక్కువగా ఉందని, అదేవిధంగా వైద్య సిబ్బంది కొందరు విధుల కు సక్రమంగా హాజరు కాలేదని గురువారం ఆర్పిపి నాయకులు మున్నా, రామచంద్ర లు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పేదలు జబ్బుల బారిన పడి నిత్యం ఆస్పత్రికి వస్తుంటారు. అయితే వారికి సిబ్బంది మందులు లేవని చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి నాయకులు ఉన్నారు.

## మంత్రి నాదెండ్లని కలిసిన జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఆహార పౌరసరఫరాల శాఖ వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని విజయవాడలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ అనంత జిల్లా రాజకీయాల గురించి జయరాం రెడ్డితో ఆరా తీశారు.

## పకడ్బందీగా సామాజిక తనికి



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల పరిషత్ కార్యాలయం నందు 18 వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం ఎపివో సంజీవ రెడ్డి నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు ఈ నెల ఆఖరు వరకు సామాజిక తనికి నిర్వహిస్తున్నట్లు , ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జరిగిన పనులన్నింటికి రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో పనులన్నింటినీ పరిశీలించి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. ఉపాధి హామీ సిబ్బంది సామాజిక తనిఖీ సిబ్బంది. ఎస్ ఆర్ పి తిరుమలేష్, , ఎ పి ఎం సాంబశివుడు ఈ సి అశోక్ కుమార్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు డి ర్ పి లు పాల్గొన్నారు.

## బాలికలకు అవగాహన సదస్సు



తాడిమరి మేజర్ న్యూస్: తాడిమర్రి గ్రామంలో స్థానిక కస్తూరిబా బాలికల వసతి గృహంలో ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు ప్రస్తుత సమాజంలో ఇతరులతో ఏ విధంగా మెలగాలి ఎలా సంస్కారంతో మనం విద్యాభ్యాసం కొనసాగించాలి అదేవిధంగా ప్రతి ఒక్కరిని మర్యాదగా ప్రేమతో పలకరించాలని అలాగే పిల్లలు టీవీల వల్ల ఏ విధంగా చెడిపోతున్నారు అదేవిధంగా మొబైల్ వల్ల ఈ బాలికలు చాలా అందులోనే చెడుకు అలవడుతున్నారని అదేవిధంగా బాలికలకు బ్యాడ్ టచ్ అంటే ఏమిటి అలాగే గుడ్ టచ్ అంటే ఏమిటి తదితర అంశాలపై బాలికలకు పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ రమేష్ విష్ణు పాల్గొన్నారు.

# కదిరిలో ఏడీజే కోర్టు ఏర్పాటు చేయాలి

## - అసెంబ్లీలో కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కదిరిలో ఏడీజే కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం అసెంబ్లీలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుమతితో సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ కదిరి నియోజక వర్గంలోని ఆరు మండలాలు, అలాగే పుట్టపర్తి నియోజకవర్గం లోని మూడు మండలాలు కదిరి కోర్టు ద్వారా కేసులు పరిష్కారమవుతాయని, కదిరిలో ఏడీజే కోర్టు ఏర్పాటు చేస్తే పది మండలాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్గం కలిసి కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తూ ఆమోదంతో పాటు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఈ అంశంపై మాట్లాడే అవకాశాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవకాశం కల్పించారు. రాయలసీమ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్నటువంటి ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫారుక్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



రాయలసీమ జనభా 1.5కోట్ల మంది ఉన్నారని, జనాభా సమస్య, కేసుల కోసం 400 నుండి 500 కిలో మీటర్లు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఓ మంచి ఆలోచనతో బెంచ్ ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. గత వైసీపీ పాలనలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కర్నూల్‌కు వస్తే జగన్మోహన్‌రెడ్డి దౌర్జన్యం చేశారని, ఇప్పటికే రాయలసీమ ప్రజలు గుర్తు పెట్టుకొన్నట్లు తెలిపారు. రాయలసీమలోని చాలా మంది న్యాయవాదులకు టాలెంట్ ఉందని, కేవలం ఒక కోర్టు ఉండడంతో సీనియర్ న్యాయవాదుల వద్దకు కేసుఫైల్స్‌ను పంపి, వృత్తిని కొనసాగిస్తున్నారని, బెంచ్ ఏర్పాటు చేయడం వల్ల రెండో స్థాయి న్యాయవాదులకు ఈ బెంచ్ ఏర్పాటు చేయడంతో రాయలసీమలోని న్యాయవాదులకు అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ద్వారా సహకారమువుందని తెలిపారు. ప్రత్యేకించి రాయలసీమ ప్రజలు పటిష్టతమైన, సమర్ధవంతమైన, నిర్మాయాత్మకమైన నాయకత్వం అధికారంలో ఉంటే ప్రజల జీవితాలలో మంచి ఏ మేర తీసుకురావచ్చునో ఉదాహరణగా అని అన్నారు. సభ ముందుకు ఈ తీర్మానం తీసుకొచ్చి తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫారుక్‌లకు రాయలసీమ ప్రాంత, కదిరి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి

## - శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని పెంపొందించాలి - అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కార్యకలాపాలను నిత్యం కొనసాగించాలి

## - నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్ళాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలని, వారిలో శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియంలో సమగ్ర శిక్ష మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేయడం జరగగా, జిల్లాలో 21 ల్యాబ్ లను మంజూరు చేయగా, అందులో 19 ల్యాబ్స్ ప్రస్తుతం పని చేయడం జరుగుతుండగా, వాటిలో 18 ప్రభుత్వ పాఠశాలల్లో, ఒక ప్రైవేట్ పాఠశాలలో ల్యాబ్స్ నడుస్తున్నాయన్నారు. నిబంధనల ప్రకారం ఆయా పాఠశాలల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నోడల్ అధికారులకు వర్క్ షాప్




నిర్వహించాలని, వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వాలని, శిక్షణ తీసుకున్న వారు వారి పాఠశాలలో మరొకరికి శిక్షణ ఇవ్వాలని, శిక్షణకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేయాలని, నోడల్ టీచర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ల్యాబ్స్ కార్యకలాపాలను నిత్యం కొనసాగించాలని ఆదేశించారు. ఈ విషయమై రోజువారిగా పర్యవేక్షణ చేయాలని, నిత్యం సమీక్ష నిర్వహించేందుకోసం ఒక ప్రొఫార్మా తయారు చేయాలని సమగ్ర శిక్ష ఏపీసీని ఆదేశించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి వారిలో సైన్స్ దృక్పథాన్ని ఏర్పాటు చేయాలని, వారికి సైన్స్ ల్యాబ్ ని అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా సైన్స్ మ్యూజియంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రతి ఏడాది ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, అందులో విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేలా చూడాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కు సైన్స్ బోధకులను ఏర్పాటు చేయాలన్నారు. అదనపు నిధుల కోసం ఉన్నతాధికారులకు లేఖ రాయాలన్నారు. జిల్లా సైన్స్ మ్యూజియాన్ని ప్రతిరోజు ఒక పాఠశాల విద్యార్థులు వచ్చి విజిట్ చేసేలా షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు.సమావేశంలో డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి నాగరాజు, సైన్స్ ఆఫీసర్ బాలమురళీకృష్ణ, డిపిఎం నాగరాజు, ఆయా కళాశాలల హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# పలుశాఖల మంత్రులను కలిసి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే బండారు

**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా వున్న ఆరు మండలాలలోని పేదలకు ఇంటి పట్టాలు అందించడంతో పాటు పక్కాగృహాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదు కు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి పత్రం అందజేశారు. శింగనమల మండలం ఉల్లికల్లు,ఉల్లికంటి గ్రామస్తులకు పునరావాసం ఆర్ అండ్ ర్ ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వినతి పత్రం అందజేశారు. అనంతరం నియోజవర్గంలోని బీసీ,ఎస్సీ స్కూల్స్ మరియు హాస్టల్స్ లోని సౌకర్యాలు,అభివృద్ధి కొరకు నిధులు ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డొల్ల బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నార్పల మండలం లోని గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవ సన్నిధిని పుణ్యక్షేత్రం గా గుర్తించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి వినతి అందించారు. శ్రీ గూగూడు కుల్లాయిస్వామి సన్నిధి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని నార్పల, బుక్కరాయసముద్రం, శింగనమల, గార్లదిన్నె మండలాలను కరువు ప్రాంతాలగా ప్రకటించి ఆ మండలాలకు కేంద్ర మరియు



రాష్ట్ర నిధులను కేటాయించి, ప్రత్యేకంగా త్రాగు నీరు, సాగు నీరు సమస్యను పరిష్కరించాలని కోరారు. నియోజవర్గంలోని పలు అంశాలపై రాష్ట్ర మంత్రులకు నివేదించిన వినతి పత్రాలు అందించగా మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.

# శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు గవర్నర్ రాక

## - జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. 22వ తేదీ రాత్రి బెంగళూరు నుంచి రహదారి మార్గం గుండా గవర్నర్ పుట్టపర్తికి రానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తో పాటు జిల్లా ఎస్పీ వి.రత్న గవర్నర్ పర్యటన సందర్భంగా పలు ప్రాంతాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ సత్యసాయి, ట్రస్ట్ సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సాయి శ్రీనివాస అతిథి గృహాన్ని పరిశీలించిన అధికారులు సూచిక బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. గవర్నర్ స్వాగతం పలికే సమయం నుండి వీడ్కోలు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన మేరకు చర్యలు తీసుకొని పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# భక్తుల కొంగు బంగారం..

-చెలిమి ఆంజనేయస్వామి ఆలయం.
-శిథిలావస్థ నుంచి తిరిగి పూర్వవైభవం వైపు
-దాతల సహకారంతో రూ.2కోట్లతో సర్వాంగ సుందరంగా తయారి
-ఈనెల 25న కార్తీకదీపం జ్యోతిర్లింగం స్థూపం ఆవిష్కరణ
-హాజరవుతున్న మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, మధు






**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణములు అతి పురాతన దేవాలయం చెలిమి సీతారామాంజనేయ స్వామి ఆలయం. ఇక్కడ వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం ఈనాటిది కాదు దాదాపు 200 సంవత్సరాలకు పైగా చరిత్ర గల ఆలయం. అప్పటినుంచి భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితుడుగా ఆంజనేయ స్వామిని భక్తులు విశేషంగా కొలుస్తుంటారు. ఆ స్వామి నోటి వెంట వచ్చే ఒకే మాట ఒకే నామస్మరణం. అదే రామనామస్మరణం అందుకే ఆంజనేయ స్వామి భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తుంటారని భక్తులు ప్రగాఢంగా నమ్ముతుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహంతో పాటు వివిధ స్వాముల విగ్రహాలు బావి మధ్యలో ద్వార్దశ జ్యోతిర్లింగ రూపంలో శివుని విగ్రహం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

### చెలిమి ఆంజనేయస్వామికి ఆ పేరెలా వచ్చిందంటే....

దాదాపు రెండు సంవత్సరాల క్రితం ధర్మవరం చిన్న గ్రామం ఈ గ్రామానికి తూర్పు ఈశాన్య భాగాన అక్కడ రైతులు చెలిమిని ఏర్పాటు చేసుకొని యాతం ద్వారా పంటలు పండించే పరిస్థితి. ఆ చెలిమి వద్దకు గ్రామస్తులు వచ్చి శు భ కార్యక్రమాలు నిర్వహించే వారిని పెద్దలు చెబుతున్నారు. రాను రాను ఆ చెలిమిని పెద్ద బావిగా తయారుచేసి భారీగా పంటలు సాగు చేసేవారు. శు భకార్యక్రమాలు చేపడుతుండడంతో వాటికి అనువుగా ధర్మవరం వాసులు కలిసికట్టుగా అక్కడ దేవాలయాన్ని నిర్మించి సీతారామాంజనేయ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఆ దేవాలయాన్ని చెలిమి ఆంజనేయస్వామి ఆలయంగా ప్రసిద్ధి గాంచింది.

### ఎన్నో అవరోధాల మధ్య పూర్వ వైభవం,....

చెలిమి ఆంజనేయస్వామి దేవాలయం నిర్మితమైన తర్వాత దాదాపు 150 సంవత్సరాల పాటు భక్తులతో కిటకిటలాడింది. ఇక్కడ స్వామివారిని నిష్టగా పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయి అన్న నమ్మకం అక్కడ భక్తుల్లో విశేషంగా ఉండేది. అయితే ధర్మవరం అనే గ్రామం రాను రాను జనాభా విపరీతంగా పెరిగిపోవడం అదే స్థాయిలో దేవాలయాల సంఖ్య కూడా ఎక్కువ ఏర్పడడంతో చెలిమి ఆంజనేయస్వామి ఆల నా పాలన చూసేవారు లేక ఆ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. అప్పటినుంచి భక్తుల రాకపోకలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ పరిస్థితిలో ఆ దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని పట్టణ ప్రముఖులు దాతలు ఐక్యంగా ముందుకు వచ్చారు. ఈ స్థలం తిరిగి దేవాలయానికి అప్పచెప్పడంలో అప్పటి ఆర్డిఓ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి వద్ద పర్సనల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మధుసూదన్ అప్పటి డిఎస్పి రమాకాంత్ కృషినీ మరువలేం. వీరందరి కృషి వల్లే ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టడం జరిగింది. 2021లో చెలిమి జీర్ణమి ధారణ సంఘం ఏర్పాటు చేసుకొని ఇప్పటివరకు ఒకటిన్నర కోటి రూపాయల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేశారు.

### పర్యటక కేంద్రంగా తీసుకొస్తాం.... దాతలు

చెలిమి ఆంజనేయస్వామి ఆలయంతో పాటు అక్కడికి వచ్చే భక్తుల ఆటవిడుపు కోసం ఆలయం చుట్టూ పర్యాటక కేంద్రంగా తీసుకురావడమే తమ ఏకైక లక్ష్యమని దాతలు పేర్కొంటున్నారు. తాము చెలిమి జీర్ణోదరణ సంఘం ఏర్పాటు చేసిన తర్వాత 11- 6- 2022న అప్పటి డిఎస్పి రామాకాంత్ చేత శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. 19- 8-23న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, 29- 12- 2023 నా పంచముఖ పంచముఖ ఆంజనేయస్వామి సూర్యుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాల ఏర్పాటుతోపాటు నాగులు కట్ట నిర్మించడం జరిగిందన్నారు. అయితే ఆ చెలిమి బావి మధ్యలో ద్వాదశ జ్యోతిర్లింగ విగ్రహాలు ఏర్పాటు భక్తులను ఎంతో ఆకర్షిస్తుందన్నారు. దేవాలయం పూర్తి కావడంతో పాటు పర్యాటక కేంద్రంగా రూపు రుద్దుకోవాలంటే మరో ఒకటిన్నర కోటి రూపాయలు అవసరమని అందుకు దాతలు కూడా ముందుకు వస్తుండడం ఆ స్వామి పట్ల భక్తి భావానికి నిదర్శనం అన్నారు.

### 25న కార్తీక దీపోత్సవం స్థూపం ఆవిష్కరణ.....

#### హాజరవుతున్న మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి

ఈనెల 25న చెలిమి ఆంజనేయస్వామి దేవాలయం నందు భారీగా కార్తీకదీపం కార్యక్రమం తో పాటు స్తూపం ఆవిష్కరణ కూడా నిర్వహిస్తున్నట్లు దాతలు పేర్కొన్నారు. ఈ దేవాలయం నిర్మాణం వెనుక ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్ డి ఏ కూటమి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. అందుకే అందుకే 25న జరిగే కార్తీకదీపం స్తూపం ఆవిష్కరణకు రాష్ట్ర మంత్రి ధర్మారం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డిలను ఆహ్వానించినట్లు కమిటీ నాయకులు పేర్కొన్నారు.
ప్రధాన రోడ్డు నుంచి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ మరమ్మత్తులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. ఆలయం చుట్టూ పర్యాటక కేంద్రంగా తీసుకురావాలని తమ అభిమతమని దాతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని నమ్మకం ఉందన్నారు..

## రాయలసీమలో హై కోర్టు ఏర్పాటుకు సీఎం పునరాలోచించాలి

**-అఖిల భారత న్యాయవాదులు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం భాస్కర్ రెడ్డి**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాయలసీమలో హై కోర్టు ఏర్పాటు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరాలోచించాలని అఖిలభారత న్యాయవాదులు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెనుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కర్నూల్ లో హై కోర్టు ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి హై కోర్టు ఏర్పాటు పనులకు సన్నద్ధం అయిన తరుణంలో ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వం కూడా రాయలసీమలోని కర్నూల్ లో హై కోర్టు ఏర్పాటు చేస్తుందని రాయలసీమలోని న్యాయవాదులు భావించారని తెలిపారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూల్ లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పడంతో రాయలసీమలోని న్యాయ వాదులు నిరసన గళాన్ని వినిపిస్తూ కోర్టు విధులు బహిష్కరణలు చేస్తున్నారని తెలిపారు. కర్నూల్ లోని హై కోర్టు తోపాటు మానవ హక్కుల కమిషన్ కూడా అమరావతికి తరలిపోతోందన్న వాదనలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు.

## సీఎంను కలసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

-మడకశిర ప్రాంతలో ప్రభుత్వం మందుగుండు, పిరంగుల పరిశ్రమల ఏర్పాటుకు1500 కోట్లకు ప్రభుత్వం ఆమోదం.
-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు - ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల.

**మడకశిర, మేజర్ న్యూస్:** అభివృద్ధిలో వెనకబడిన నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటులో భాగంగా మందుగుండు,పిరంగుల వంటి భారీ పరిశ్రమ మడకశిర ప్రాంతంలో ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో సీఎం చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని వారు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గతంలో గుండుమల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఆర్ అనంతపురం గ్రామ సమీపంలో మందుగుండు, పిరం గుల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడం శుభ పరిణామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల మాట్లాడుతూ:- రాష్ట్రంలో ప్రతి సంవత్సరం కరువు కాటకాలతో విలవిలలాడుతూ, నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతానికి మందు గుండు , పిరంగుల పరిశ్రమ ఏర్పాటుకు మొదటి విడతగా రూ 1500 కోట్లు రూపాయలు ప్రభుత్వం ఆమోదం తెలపడం శుభపరిణామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్డీయే కూటమి ఎన్నికల మేనిఫెస్టో లో భాగంగా విడతలవారీగా ఒక్కొక్కటే సీఎం నారా చంద్రబాబు నాయుడు అమలు చేసే విధంగా అడుగులు వేస్తున్నారని వారు తెలిపారు.పరిశ్రమ ఏర్పాటుకు మొదటి విడతగా 1500 కోట్ల రూపాయలు కేటయించినందున సిఎం చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తెలిపారు.



## అయ్యప్ప, శివమాలధారులకు అన్నదానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో మంత్రి సత్యకు మార్యాదవ్ సూచనల మేరకు బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు అయ్యప్ప, శివమా లాదారులకు అన్నదానం చేపట్టారు. గురువారం ఆలయ ఆవరణంలో మాలదారులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డోలారాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేరూరులో ఘనంగా కనకదాసు జయంతి..



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరు గ్రామంలో గురువారం కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనాలతో ఊరేగింపుగా కనకదాసు చిత్రపటాన్ని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామంలో కొందరు గురవయ్య వేషధారణతో అలరించారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి : బిజెపి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని బిజేపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలియజేశారు. శింగనమల నియోజకవర్గ బిజేపి నాయకులు నార్పల మండలంలో గురువారం మీడియా సమావేశం ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా శింగనమల నియోజకవర్గ బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుంద శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయింపులు జరిగేలా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సీఎం చంద్రబాబును వప్పించాలని కోరారు. నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలో తాగునీటి కోసం సుబ్బరాయుడు సాగర్ నుండి బొప్పేపల్లి కాలువ ద్వారా చెర్లోపల్లి , రామలింగాయపల్లి కి తీసుకరావాలని సూచించారు. జాజివంక ద్వారా నీటిని తీసుక రావడం వలన దూరం తగ్గడంతో పాటు పుట్లూరు, కోమటికుంట్ల,గరుగుచింతలపల్లి చెరువులకు నీరు పోవడానికి కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎల్లనూరు మండలంలో బొప్పేపల్లి చెరువుకు నీరు పోయే కాలువ మరమ్మతులు చేపట్టి చెరువుకు నీటిని విడుదల చేయాలని కోరారు. శింగనమల మండలంలో మరవకొమ్మ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. చెరువు మరవ పారుతున్నపుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



బుక్కరాయసముద్రం మండలంలో జంతలూరు గ్రామం వద్ద మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నార్పల మండలంలో పాత బస్టాండ్ ను తొలగించి నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గండికోట ఎత్తిపోతల పథకం ద్వారా సుబ్బరాయ సాగర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా పైపులైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ పైపుల లైన్ నిర్మాణంతో పుట్లూరు,యల్లనూరు,నార్పల మండలాలకు తాగు, సాగునీటిని సరఫరా చేయవచ్చని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాలు అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి ప్రత్యేకంగా నిధులు తీసుకరావాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాసూలు చంద్రమోహన్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు ను కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు అని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం నియోజవర్గంలోని సమస్యలను పరిష్కరించడం కోసం నిధుల కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విన్నవించడం శుభపరిణామం అన్నారు. శింగనమల మండల కేంద్రంలోని మరువ కొమ్మ బ్రిడ్జి కోసం, చాగల్ రిజర్వాయర్ ముంపు గ్రామాలు ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి,ఆర్ అండ్ ఆర్ కొత్త ప్యాకేజీకి నిధులు కేటాయించాలని,రాచేపల్లి లెదర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించేలా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. రైతులకు సాగు, తాగునీరు అందించేందు నిధులు కేటాయించాలని అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకెళ్లడం శుభపరిణామం అన్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి అదేవిధంగా ఆయా శాఖల సమస్యలపై ఆయా శాఖల మంత్రులకు నియోజకవర్గ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కోరడం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీ కి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాసూలు చంద్రమోహన్ వివరించారు.

# నూతన మారెమ్మ దేవాలయం నిర్మాణానికి గ్రామ పెద్దలు భూమిపూజ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ పంచాయతీ లోని అరవాండ్లపల్లి తండాలో నూతన మారెమ్మ దేవాలయం నిర్మాణం కోసం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం సుమారు 50 లక్షల పైబడి ఖర్చుతో గుడి నిర్మాణం చేపట్టడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు గ్రామ నడి బొడ్డున వేద పండితుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని మారెమ్మ పూజారి బొట్టు రమణ నాయక్ నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో గత కొన్ని రోజులుగా గుడి నిర్మాణం చేపట్టేందుకు ఇటుకలు ఇసుక కడ్డీలు కంకర ఇతర సామాగ్రిని సమకూర్చుకోవడం జరుగుతోందన్నారు. దాతల సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మొదటగా ఆ గ్రామానికి చెందిన రాము నాయక్ కుమారులు మురళి నాయక్ ,మోతి నాయకు లురూ. 30 వేల 116 రూపాయలు అందించినట్లు తెలిపారు. గుడి నిర్మాణం వీలైనంత



త్వరగా పూర్తి చేసేందుకు గ్రామస్తులు సహకారంతో పని చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సమితి ప్రెసిడెంట్ రామా నాయక్, దశరథ నాయక్, నాగేశ్వర నాయక్, కుళ్లాయి నాయక్, భీముడు నాయక్, శంకర్ నాయక్, సురేందర్ నాయక్, సేవే నాయక్, బొజ్జ నాయక్, గ్రామస్తులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుంచే విద్యార్థి దీక్ష చేయాలి..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి తెలిపారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని డి ఎన్ టి బాయ్స్ హాస్టల్లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మాటలో మార్పు, పనిలో నేర్పు,, ఓటమిలో ఓర్పు ఉంటే చాలు జీవితంలో విజయాలు తరగతి గదుల నుండే వస్తాయన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వసతి గృహ హెచ్ డబ్ల్యు ఓ రవీంద్రనాథ్ ఠాగూర్, విద్యార్థులు, వసతి గృహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 26న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**



కూడేరు, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నవంబర్ 26-2007వ సంవత్సరంలో కృష్ణమాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ కమిటీని స్థాపించి వికలాంగులలో చైతన్యం ఆత్మస్థైర్యం నింపుతూ వికలాంగులు ఆత్మగౌరవంతో బ్రతకాలని వికలాంగులు భవిష్యత్తులో ముందుకెళ్లాలనే కాన్సెప్ట్ తో వికలాంగుల సమస్యల్లో భాగంగా ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అన్ని మండలాలలో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని వికలాంగులందరూ పాల్గొనాలని వికలాంగుల హక్కుల పోరాట సమతి రాష్ట కార్యదర్శి ఓ పెద్దన్న పిలుపునిచ్చారు.

# నిరుపేద దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి -ఎమ్మార్పీఎస్ఎస్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి (ఎమ్మార్పీఎస్ఎస్) అనంతపురము జిల్లా అధ్యక్షులు కొయ్యలదిన్నె చలపతి ఆధ్వర్యంలో పామిడి మండల తహశీల్దార్ శ్రీధర్కు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామిడి మండలం జి.కొట్టాల గ్రామంలో దాదాపు 35 మంది దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు లేవని... ప్రభుత్వాలు మరుతున్నా దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇళ్లు లేక దళిత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ స్పందిస్తూ గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం స్థలం సేకరించి సర్వే చేసి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శి శంకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు అరవింద్, కార్యవర్గ సభ్యులు సురేష్, అశోక్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# 24న నాగిరెడ్డిపల్లి గార్డెన్స్లో కార్తీకమాస వనభోజన కార్యక్రమం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా వాల్మీకి గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న నగర సమీపంలోని నాగిరెడ్డి గార్డెన్స్లో కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్, సభ్యులు రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ బి ఈశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వాల్మీకి గెజిటెడ్ అధికారులందరు ఈకార్తీక మాస వనభోజన పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం 8179192331 సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకుల వినతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ పరిధిలోని మెయిన్ బజార్, అన్ని గ్రామాలలో వీధిలైట్లు లేక అంధకారంలో ఉన్నాయి. గురువారం పంచాయతీ కార్యాలయంలో సిపిఐ నాయకులు వెంకట రమణ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ దాది రెడ్డి విశ్వనాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వీధిలైట్ల లేకపోవడం చేత అనేక కాలనీలు చీకటి మయంగా మారాయని, పాములు, విషపు పురుగులు వలన ఇబ్బందులు గురవుతున్నామని, వీటిని గుర్తించి వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, గంగాద్రి, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, తదితరులు ఉన్నారు.





# అభ్యుదయ కాలనీ వాసులు సీపీఐలో చేరిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము నగర శివారులోని అభ్యుదయ కాలనీ నుండి దాదాపు వంద కుటుంబాలు గురువారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐలో చేరారు.ఆ కుటుంబాలకు సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పార్టీ ఖండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందన్నారు.నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా క్రమశిక్షణతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,సహాయ కార్యదర్శులు రమణయ్య అలిపిర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఇన్సఫ్ నగర అధ్యక్షుడు చాంద్ బాషా, నగర కార్యవర్గ సభ్యులు మున్నా, నవ యుగ శాఖకాలనీ రాజు,నాగప్ప అభ్యుదయ కాలనీ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాగభూషణం, పద్మ పాల్గొన్నారు.

# క్రైస్తవుల స్మశానవాటికల కోసం స్థలాలు సేకరించాలని ఆదేశాలివ్వడం హర్షనీయం

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవుల స్మశాన వాటికల కోసం స్థలాలు సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనారిటీ సంక్షేమ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం హర్షనీయమని అనంతపురము జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయడం మంచి నిర్ణయమన్నారు. అదే విధంగా క్రిస్టియన్ల వివాహ లైసెన్స్ రెన్యువల్‌ను మూడు సంవత్సరాల నుండి పది సంవత్సరాలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు సదవకాశం విత్తన ఉత్పత్తి కోసం విదేశీ కంపెనీలతో గ్లోబల్ సన్ రైస్ సీడ్స్ ఒప్పందం



కూడేరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో రైతులకు మరో సదవకాశం గ్లోబల్ సన్ రైస్ సీడ్స్ వారు కూడేరు మరుట్ల గార్లదిన్నె తదితర ప్రాంతాలలో ఇతను ఉత్పత్తి అభివృద్ధి చేసేందుకు భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవు తున్నట్లు గ్లోబల్ సన్ రైస్ సీడ్స్ వారు తెలియజేశారు. వారు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లాలోని కరువు ప్రాంతమైన కోడేరు మరుట్ల , గార్లదిన్నె ప్రాంతాలలో ఉత్పత్తి చేసేందుకు వాతావరణం మరియు భూములు అనుకూలంగా ఉన్నాయని రైతులు ముందుకు వస్తే వారి భూములను లీజుకు తీసుకొని ఇతను ఉత్పత్తి చేసేందుకు విదేశీ కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, రైతులకు ఇది మంచి అవకాశం అని ఇలాంటి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడం వలన భూములలో భూసారాన్ని పెంపొందించే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని, గ్లోబల్ సన్ రైజ్ సీడ్స్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో కొన్ని భూములను గుర్తించడం జరిగిందని మరి కొంతమంది రైతులతో మాట్లాడి మరికొన్ని ఎకరాలను లీజుకు తీసుకునేం దుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని త్వరలోనే విదేశీ కంపెనీల బృందాలు గ్రామాలలో పర్యటించి భూసార పరీక్షలు నిర్వహించి విత్తనోత్పత్తికి అవసరమయ్యే భూములను లీజుకు తీసుకోవడం జరుగుతుందని రైతులకు ఇది మంచి అవకాశం అని దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# బిజెపికి కార్యకర్తలే నిజమైన వారసులు



ముదిగుబ్బ మేజర్ న్యూస్: పార్టీ పటిష్టతకు, విస్తరణకు, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం బిజెపి చేపట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి క్రమశిక్షణ గల కార్యకర్తలు బిజెపి పార్టీకి ప్రధాన బలమని, వారి త్యాగాలు వెలకట్టలేనివని గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సంఘటన పర్వ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తోంది. ప్రపంచ స్థాయిలో భారతదేశానికి ఎనలేని గుర్తింపు కల్పించారని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారతదేశాన్ని తీసుకొని వచ్చారన్నారు, కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. పారదర్శక పాలన, అభివృద్ధే ధ్యేయంగా సేవలందిస్తున్న బిజెపికి ప్రజలలో అనూహ్య మద్దతు లభిస్తోందన్నారు. ప్రజల నుండి వస్తున్న స్పందనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి విస్తృత స్థాయికి చేరుకోవడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఆశయ సాధనకు కృషి చేసిన సామాన్య కార్యకర్త సైతం జాతీయ స్థాయికి చేరుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, వెంకటేష్, లక్ష్మీ ప్రసాద్, ఫణీంద్ర, ప్రసాద్, చంద్ర, సంజీవరెడ్డి చరితలు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడు ఇనాయతుల్లాను కలిసిన సినీ నటుడు నాగినీడు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : స్థానిక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు తెలుగు సినిమాలలో నటించిన తెలుగు సినీ నటులు వెల్లంకి నాగినీడు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి జిల్లా అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు కలయిక భగవంతుని సంకల్పమని భావించి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ కొద్దిసేపు తమ అనుభవాలను నెమరు వేసుకుంటూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వెల్లంకి నాగినీడు మాట్లాడుతూ ఇన్ని రోజులు వృత్తిపరంగా సమాజానికి సేవలు అందించిన తరుణంలో చివరగా ఒక శాశ్వతమైన సేవకు సంకల్పం చేసి నాంది పలకడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ప్రాంతంలో దాదాపుగా 90ఎకరాలు భూమిని కొనుగోలు చేసి ఆ ప్రదేశంలో పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పేద విద్యార్థులకు ఉచిత విద్యా సేవలందించి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శాశ్వతంగా ఏపీలో పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ విద్యా సేవలతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విద్యాసంస్థను స్థాపించడం జరుగుతూ ఉందని తెలిపారు. అతి తొందరలోనే ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభోత్సవానికి ఇనాయతుల్లాను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా హిందూపురం కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లా ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అన్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ వెల్లంకి నాగినీడు సేవా దృక్పథానికి అభినందిస్తున్నానని అన్నారు. సమాజంలో మంచి సేవలు అందించే సేవాగుణం కలిగిన వెల్లంకి నాగినీడు తనను కలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలుగు సినీ నటులు వెల్లంకి నాగినీడు సేవలలో పాల్గొంటానని ఈ సందర్భంగా ఇనాయతుల్లా పేర్కొన్నారు.

# ఏకగ్రీవంగా ఏపీయూడబ్ల్యూజే తాడిమర్రి మండల కమిటీ ఎంపిక

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి లో స్థానిక కార్యాలయం లో గురువారం నాడు ఏపీయూడబ్ల్యూజే మండల కమిటి ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది . ఈ కమిటిలో గౌరవ అధ్యక్షులుగా వీర బొమ్మ నాగరాజయ్య( వార్త) మండల అధ్యక్షులుగా గుమ్మడం ఓబుల పతి (విశాలాంధ్ర) ఉపాధ్యక్షులుగా నీరుగంటి వెంకటేష్( సీనియర్ పాత్రికేయులు) ప్రధాన కార్యదర్శిగా ఆగిలే అనంతరెడ్డి ( లీగల్ పాయింట్) కార్యదర్శిగా కొంకాసాయి ప్రభు (ప్రజాశక్తి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు సి వీరనారప్ప( సాక్షి) సహాయ కార్యదర్శి ఎం ఆదినారాయణ (ఆంధ్రప్రభ) వీరి అధ్యక్షతన ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు ఓబులపతి మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై విస్తృతంగా పోరాడుతాను అని, విరి అభివృద్ధికి కృషి చేస్తాను అని , ఈ పదవి నాకు మరింత బాధ్యతను పెంచింది అని తెలిపారు.



# నామకరణం కార్యక్రమానికి హాజరైన తెదేపా నాయకులు

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామంలో ని శ్రీ లక్ష్మీ నిడిమామిడ మ్మ దేవస్థానం వద్ద గురువారం టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి తమ్ముని కుమారుడి నామకరణం మరియు కేశ ఖండన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మరియు ఎంపీ బికె పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్ హాజరయ్యారు. తొలుతగా తన ఆహ్వానం నుంచి కార్యక్రమానికి వచ్చిన టీడీపీ నాయకులకు మురళి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తెదేపా నాయకులు శ్రీలక్ష్మి నిడి మామిడమ్మ దేవతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తెదేపా నాయకులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నామకరణ కార్యక్రమం లో భాగంగా చిన్నారి బాబు మహానందను వారు ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు, సుబ్బరత్నమ్మ, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణ మూర్తి, జమ్మానిపల్లి మరియు తురకవాండ్లపల్లి గ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ పెద్దలు, దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సువిశాల దేవాలయంలో గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ, షిరిడి సాయి విగ్రహ ప్రతిష్టను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ శివారులో సు విశాల ప్రదేశంలో నూతనంగా నిర్మించిన నూతన దేవాలయం లో గత మూడు రోజులుగా ప్రతిష్ట మహోత్సవ కర్త పొన్నూరు నీలకంతేశ్వర రెడ్డి, పొన్నూరు నాగేంద్ర రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం, స్వస్తి వాచనము, కంకణ ధారణ,



షోడశ ఉపచార పూజ, పుష్ప దివాసము హెూమము, ధ్వజస్థాపన, గ్రామోత్సవం నిర్వహించారు. గురువారం గర్భాలయంలో మంటప పూజ, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన హెూమాలు, ప్రాణ ప్రతిష్ట, కళ్యాణ హెూమము, గో దర్శనం నిర్వహిం చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన దేవాలయ ఆరంభం విగ్రహ ప్రతిష్టలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కాక దూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దైవ కార్యం లో పాల్గొన్నారు.

# మాదిగ ఉపాధ్యాయుల సమస్యలపై డిఈవోకు ఎంఈఎఫ్ విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదిగ ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈవోల సమస్యలను పరిష్కరించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో డిఈవో ప్రసాద్‌బాబుకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ వి.మహేశ్వరి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రెండు నెలల క్రితం సమగ్రశిక్ష నుండి రిలీవైందని, ఆమె భర్త గురుప్రసాద్ ఎంఈవో–2గా పెద్దవడగూరులో పనిచేస్తున్నారన్నారు. మహేశ్వరి పై మానసిక వికలాంగుడైన ఆమె సోదరుడు ఆధారపడ్డాడని, ఆతని బాగోగులు చూసుకోవాల్సిన అవసరం ఆమెపై ఉందని డీఈవోకు వివరించారు. ఉపాధ్యాయురాలు మహేశ్వరికి అటు స్పౌజ్, ఇటు మానవీయ కోణంలో గుర్తించి అనుకూలమైన చోట గుత్తి బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్లో పోస్టింగ్ ఇవ్వాలని డిఈవోను కోరారు. శింగనమల మండలం తరిమెల జెడ్పి హైస్కూల్లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు (స్కూల్ అసిస్టెంట్) వేమ నారాయణ కు బ్రెయిన్ స్ట్రోక్ వల్ల గత ఐదేళ్లుగా కాలు, చేయ్యి సరిగ్గా పనిచేయడం లేదని, ఇటీవల అతనికి మళ్లీ గుండెపోటు వచ్చి చాలా ఇబ్బందులు



పడుతున్నారని డిఈవోకు వివరించారు. ప్రస్తుతం వేమ నారాయణ కుటుంబం కదిరిలో నివాసముందని, అందువల్ల అతన్ని కదిరి పట్టణ సమీపంలోని ఏదైనా ఒక పాఠశాలకు డిప్యూటేషన్ చేయాలని డిఈవోను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఎంఈవో–2 గురుప్రసాద్, ఎంఈఎఫ్ నాయకులు, మాదిగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా ఉద్యోగ భద్రత లేక చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలంటూ గురువారం పారిశుద్ధ్య కార్మికులతో కలసి సిపిఎం నాయకులు స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో నిరవధిక సమ్మె బాట పడతామని వారు హెచ్చరించారు. దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ భద్రత కల్పించలేదని, కార్మికుల కందాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, కనీస వేతనం ఇవ్వడం లేదని వారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గతంలో పలుసార్లు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకపోవడంతో ఆందోళన పాట చేపట్టినట్లు వారు తెలిపారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు కార్మికులకు అందాల్సిన అన్ని వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.




## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు టెండర్ల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని 51 సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సి.సి కెమెరాల ఏర్పాటుకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ డి.డి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి వసతి గృహంలోనూ 4 సి.సి కెమెరాలతో పాటు వాటికి అవసరమైన పూర్తి పరికరాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఆసక్తి గల వారికి ఈనెల 22 నుండి డిసెంబర్ 04 సాయంత్రం 5 గంటల వరకు టెండర్ ఫారాలను జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో పొంది, వాటిని పూరించి కార్యాలయంలోనే టెండర్ బాక్సుల్లో వేయాలని డి.డి తెలిపారు. టెండర్ బాక్సులను డిసెంబర్ 5న జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో తెరవబడుతుందని, టెండరు వేసి పేర్లు రాకున్నా వారు కట్టిన ఈఎండి అమౌంట్ వెనక్కు ఇవ్వబదని డి.డి తెలిపారు. ధరఖాస్తు చేయు వారు టెండరు నోటిసులోని షరతులను గమనించాలని ఆయన తెలిపారు.

## న్యాయ విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విశాఖ నగరంలో న్యాయ విద్యార్థినిపై ప్రేమ పేరుతో నయవంచన చేసి దారుణంగా అత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐలూ) జిల్లా అధ్యక్షుడు వీర యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలు, బాలికలు, యువతులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, నిత్యం ఎదోక ప్రాంతంలో దాడులు, ఆత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో ఆత్యాచారానికి గురైన బాధిత న్యాయ విద్యార్థిని కుటుంబానికి మనోధైర్యం కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. దుర్మార్గుల్ని శిక్షించి సత్వర న్యాయం చేసే విధంగా ప్రతేక ఫాస్ట ట్రాక్ కోర్టు పెట్టాలని కోరారు. యువతలో ఇలాంటి ఘటనలపై సామాజిక స్పృహను పెంచేందుకు రాష్ట్రవ్యాపితంగా ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని వీరు యాదవ్ డిమాండ్ చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన మాజీ సర్పంచ్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : నల్లచెరువు మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై మాజీ సీఎం జగన్ కు వివరించినట్లు చెప్పారు. వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పార్టీ నాయకత్వం సమన్వయకర్త నియమించాలని వివరించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని పార్టీ కుటుంబ సభ్యులందరూ ధైర్యం గా ఉండి అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చక పోవడంతో వాటిపై దృష్టి సాధించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని సూచించారన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంనకు చెందిన వైయస్సార్ సీపీ నాయకులు తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు అనంతపురం వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లా వ్యాప్తంగా నెలకొన్న రాజకీయ విశేషాలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలూరు సాంబశివారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా వారు ఎవరు కూడా అక్రమ కేసులకు భయపడ వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న సంస్కృతి కళాశాలపై చర్యలు తీసుకోవాలి..

**– పి ఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యను వ్యాపారంగా మార్చిన పుట్టపర్తి సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. గురువారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కళాశాల వారు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పరీక్ష సమయంలో మొత్తం ఫీజు చెల్లిస్తే పరీక్షలు రాయిస్తామని హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. యూనివర్సిటీ అధికారులు స్పందించి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో పి ఎస్ యు నాయకులు నాగసాయి, చిన్ని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకాపా ఇంచార్జ్ కార్యదర్శి శివకుమార్..



గుడిబండ మేజర్ న్యూస్ : కర్ణాటక ప్రాంతం శిరా పట్టణంలో గల అన్నపూర్ణేశ్వరి కళ్యాణమండపం లో జరిగిన గుడిబండ మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన భరత్ రెడ్డి సోదరి వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం మడకశిర మండలం బి.రాయపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు. హనుమంత రాయప్ప కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఈరలక్కప్ప మరియు వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్. వీరితోపాటు అమరాపురం సర్పంచ్ వాగేష్,మందలపల్లి సర్పంచ్ అశ్వత్,మాజీ డీలర్ నాగరాజు,కరేగౌడు,గుడ్డద హళ్లి నాగరాజు, పాల్గొన్నారు.